తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

అంధత్వ నివారణే 'కంటి వెలుగు' లక్ష్యం

బచ్చన్నపేట : అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని చేపట్టిందని బోనకొల్లూరు సర్పంచ్ మీస అయిలుమల్లయ్య తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్‌తో కలిసి సర్పంచ్ ఐలుమల్లయ్య గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఆర్థిక, ఇతర ఇబ్బందుల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోకపోతుండడంతో ప్రభుత్వమే ఉచితంగా పరీక్షలు చేయించి అద్దాలు, మందులు సైతం ఉచితంగా అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి రాజు, వార్డు సభ్యులు మాల్ల అయ్యాల్లం, బద్దిపడిగె మల్లికార్జున్‌రెడ్డి, పల్లపు సిద్దమ్మ, బోదాసు యాదమ్మ, చేర్యాల యమున, పూల బాలలక్ష్మి, పల్లపు రజిత, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, వైద్యురాలు రమ్య, ఆప్తాల్మాలజిస్ట్ ప్రవీణ్, సిబ్బంది హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



బచ్చన్నపేట : శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

దేవరుప్పుల : మండలంలోని రంబోజీగూడెంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సర్పంచ్ సింగిరెడ్డి సరిత సతీష్ ప్రారంభించి మాట్లాడారు. శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు సుజాత మల్లికార్జున్, ఉపసర్పంచ్ గొడుగు భాగ్యలక్ష్మి వేణు. వార్డు సభ్యులు మోహన్‌రెడ్డి, సోమయ్య, వైద్యుడు మనోజ్, డీఏఓ జావిద్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, విజయ, సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పులలో..

ఉపాధి అవకాశాలను వినియోగించుకోండి



దేవరుప్పుల : ఉపాధి అవకాశాలను మహిళలు వినియోగించుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. మండల కేంద్రంలోని కుట్టుశిక్షణ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. మంత్రి దయాకర్‌రావు చొరవతో ఉచితంగా శిక్షణ ఇప్పించి మిషన్లు అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో చందన మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, ఐకేపీ సీసీ వసంత, ట్రైనీ గోలి రజిత, మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

బచ్చన్నపేట : రైతులు నూతన సాగు పద్ధతులను అవలంభించి పంటల్లో అధిక దిగుబడులు సాధించాలని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆయా గ్రామాల ఏఈఓలు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కొత్తగా ఎన్నికైన సందర్భంగా మండల కోఆర్డినేటర్ చల్ల శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో గురువారం సన్మానించారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడారు. వర్షాకాలంలో పంటలకు చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తెలిపారు. వాటిని తట్టుకునే వంగడాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాల వారీగా పత్తి, మొక్కజొన్న లాంటి ఆరుతడి పంటల గురించి రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. చాలా మంది రైతులు వరి పంట ఎక్కువగా సాగు చేస్తున్నారని తెలిపారు. పంటల సాగు వివరాలను రైతులకు క్షుణ్ణంగా వివరించాలని కోరారు. రేపు రైతు వేదికల్లో నిర్వహించే రైతు సంబురాల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏఓ) విద్యాకర్‌రెడ్డి, బొమ్మెన ఆంజనేయులు, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, ఫిరోజ్, జూకంటి కిష్టయ్య, భానుచందర్, శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, ఏఈఓలు భాగ్య, హారిక, రాజ్‌కుమార్, వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న రమణారెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధన

లింగాలఘణపురం : ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యాబోధన లభిస్తోందని నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల ఆవరణలో హెడ్‌మాస్టర్ల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి గురువారం బడిబాట సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లుట్లలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ స్వరూపరాణి మాట్లాడారు. ఈనెల 3 నుంచి 9 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించిందని చెప్పారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ఉపాధ్యాయులు, ప్రజలు కృషి చేయాలని కోరారు.



మాట్లాడుతున్న సర్పంచ్ చిట్ల స్వరూపరాణి

లక్ష్మీనర్సింహస్వామి జయంతి ఉత్సవాలు



జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని పడమర కొండపై శ్రీలక్ష్మీనర్సింహస్వామి జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు స్వామి వారికి 81 కలశాలతో అభిషేకం, తులసి కుంకుమ, సహస్ర నామార్చన, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు వెంకటాచార్యులు, కృష్ణమచార్యులు భక్తులు పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనులతోనే గ్రామాభివృద్ధి



బోర్ వేయిస్తున్న సర్పంచ్ పద్మ

దేవరుప్పుల : పల్లెప్రగతి పనులతోనే గ్రామ అభివృద్ధి జరుగుతోందని చిన్నమడూరు సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలో మంత్రి దయాకర్‌రావు సహకారంతో ఎంపీటీసీ గొడుగు సుజాత కేటాయించిన నిధులతో నర్సరీ, స్మశాన వాటిక, రామాలయ ఏరియాలో గురువారం బోర్లు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడారు. ప్రజలకు కనీస వసతులు కల్పించేందుకు ప్రభుత్వం పాటుపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు గొడుగు సుజాత మల్లిఖార్జున్, ఉపసర్పంచ్ కంకటి యాదగిరి, గ్రామ కార్యదర్శి రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణమూర్తి, వార్డు సభ్యులు భాస్కర్, సోమనర్సయ్య, ఐలయ్య, కృష్ణ, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు వంగ అర్జున్, జనగామ సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు



కొడకండ్ల : మండలంలోని మొండ్రాయిలో బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ట, దుర్గామాత ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయం. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

గీత కార్మికుడి మృతి

దేవరుప్పుల : మండలంలోని కామారెడ్డిగూడెంకు చెందిన గీత కార్మికుడు దుద్దుల నర్సయ్య (45) గొల్లపల్లి వంతెన వద్ద గురువారం వాహనం అదుపు తప్పి కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. నర్సయ్య తలకు గాయాలై మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

..గాయాలు

చిల్పూరు : కృష్ణాజిగూడెంకు చెందిన వడ్లకొండ శ్రీను తాటిచెట్టు పైనుంచి పడి గాయాల పాలయ్యాడు. ఆయన్ను ఎంజీఎంకు తరలించారు.

జెడ్పీ చైర్మన్‌కు పరామర్శ



స్టేషన్‌ఘన్‌పూర్ : జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిని హనుమకొండలోని నివాసంలో వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊరడి శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. సంపత్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఆర్థికసాయం



జనగామ : మండలంలోని అడవి కేశ్వాపూర్‌కు చెందిన దండు నర్సింహులు మృతి చెందగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ గురువారం రూ.10 వేల సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాన్ని కిరణ్‌కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ జయరాం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు కుమార్, మాజీ సర్పంచ్ తొట్ల నరేందర్ యాదవ్, నాయకులు భిక్షపతి, బీరయ్య, బత్తిని నిఖిల్, రామచంద్రుడు, శివనారాయణ, వేణు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండలంలోని సోలిపూర్‌కు చెందిన నందనబోయిన శ్రీను అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ.10 వేలు సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాన్ని కిరణ్‌కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పాండ్యాల రాజు, సాయిల్ల రాజు, పరశురాములు, శ్రీను, భిక్షపతి, ఉదయ్, హేమంత్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన చుక్క లక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆమె భర్త బుచ్చయ్యకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఇల్లందుల హరిబాబు, గడ్డమీది మహేందర్, రమేష్, రాజు పాల్గొన్నారు.

'భూఆక్రమణకు యత్నం'

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని సర్వే నంబర్ 580, 582ల్లోని పట్టా భూమిని కొందరు ఆక్రమించాలని యత్నిస్తున్నారని పట్టాదారులు మార్క శంకరయ్య, అంజయ్య, ఈశ్వరయ్య తెలిపారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడారు. పట్టా పాస్ పుస్తకాలు, కోర్టు పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్, తహసీల్దార్ నివేదిక తమకు అనుకూలంగా ఉన్నా కొందరు చొరబడి అక్రమంగా ప్లాట్లు చేస్తున్నారని చెప్పారు.